# కరువు నేలలో జలసిరులు పారేలా..



సింగరాజ్‌పల్లి రిజర్వాయర్ కట్ట

- ముమ్మరంగా డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు
- రూ.6,500 కోట్లతో చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం

దేవరకొండ, జూన్ 28 : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో పరిధిలోనే అంతర్భాగమైన డిండి ఎత్తిపోతల పథకం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రూ 6,500 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. ఈ ఎత్తిపోతల పథకంలో భాగంగా సింగరాజ్‌పల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్నగూడెం ప్రాజెక్టుల పనులు చేపడుతున్నారు. దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లో 3.50 లక్షల ఎకరాల సాగులోకి నీరు అందనున్నాయి. ఈ రిజర్వాయర్ల పనులు పూర్తి చేస్తే దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందుతుంది. డిండి ప్రాజెక్టుతో ప్రస్తుతం 1.075 టీఎంసీ సామర్థ్యం గల రిజర్వాయర్‌తో 12 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఇప్పటికే కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా డిండిని పూర్తి స్థాయిలో నింపి డిండి ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నారు, డిండి ప్రాజెక్టుతో చందంపేట, నేరేడుగొమ్ము మండల్లోని చెరువులను నీటిని నింపారు. వేసవి కాలంలో ఎక్కడ చూసినా చెరువులు నీళ్లతో కళకళలాడుతున్నది

## నాలుగేండ్లుగా ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరు

డిండి మండలంలోని డిండి ప్రాజెక్టును స్వాతంత్ర్యం రాకముందే ప్రాజెక్టును నిర్మించారు. పురాతన ప్రాజెక్టు కింద ప్రస్తుతం 12,000 వేల ఎకరాలు భూములకు సాగు నీరు అందుతుంది. నాలుగేండ్లుగా కృష్ణ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు అధికంగా కురువడంతో డిండి ప్రాజెక్టులోకి కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా నీటిని డిండి ప్రాజెక్టులోకి వదులుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో నాలుగేండ్లుగా ప్రాజెక్టులోకి పూర్తి స్థాయి నీటిని నింపి డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు నీరు ఇస్తున్నారు.

## సింగరాజ్‌పల్లి రిజర్వాయర్

డిండి మండలంలోని సింగరాజ్‌పల్లి రిజర్వాయర్ 0.056 గల సామర్థ్యం గల రిజర్వాయర్ పనులు ఇప్పటికే 95 శాతం పనులు పూర్తయ్యాయి. ఆయకట్టు ద్వారా 6,500 ఎకరాలకు సాగునీరు అందనుంది. ప్రాజెక్టు వ్యయం అంచనా విలువ రూ.435 కోట్లు నిధులతో పనులు చేపట్టారు.

## గొట్టిముక్కల రిజర్వాయర్

దేవరకొండ మండలం గొట్టిముక్కల సమీపంలో నిర్మిస్తున్న గొట్టిముక్కల రిజర్వాయర్ సామర్థ్యం 1.075 టీఎంసీలు. ప్రాజెక్టు పనులు 95 శాతం పనులు పూర్తి చేశారు. రిజర్వాయర్ కింద సాగులోకి సుమారు 10 వేల ఎకరాల భూములు సాగులోకి వస్తున్నది. మండలంలోని సుమారు 39 గ్రామాలకు సాగు నీరు అందుతూ, భూగర్భ జలాలు బోరు, బావుల్లో నీరు పెరుగుతుందని. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.490 కోట్లు తో పనులు చేపట్టారు. రిజర్వాయర్ కట్ట పనులు పూర్తయి మెయిన్ గేట్లు పనులు పూర్తి చేశారు.

## చింతపల్లి రిజర్వాయర్

చింతపల్లి మండలంలో రిజర్వాయర్ పూర్తి చేస్తే సుమారు 6,500 ఎకరాల భూములు సాగులోకి వస్తాయి. రిజర్వాయర్ 0.86 టీఎంసీ సామర్థ్యం గల రిజర్వాయర్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.456 కోట్లు నిధులతో పనులు చేపడుతున్నారు. 30 శాతం పనులు పూర్తయ్యాయి. పనులు పూర్తయితే చింతపల్లి సమీపంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందనుంది.

## కిష్టరాంపల్లి రిజర్వాయర్

చింతపల్లి మండలంలోని కిష్టరాంపల్లి రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తే సుమారు 2,500 ఎకరాలు సాగునీరు అందనుంది. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.435 కోట్లు వ్యయంతో పనులు చేపడతున్నారు. 35 శాతం పనులు పూర్తయ్యాయి. రిజర్వాయర్ పనులు పూర్తయితే చింతపల్లి మండలంలో రెండు రిజర్వాయర్లతో సాగులోకి వస్తాయి.

## శివన్నగూడెం రిజర్వాయర్

మర్రిగూడ మండలం శివన్నగూడెంలో నిర్మిస్తున్న రిజర్వాయర్ సామర్థ్యం 11.97 టీఎంసీలు. ప్రాజెక్టు పూర్తయితే 1.46 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. 1500 కోట్లతో పనులు చేపట్టారు. దాదాపుగా 60 శాతం పనులు పూర్తయ్యాయి.



ప్రమాద బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమరి లింగయ్య

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల, జూలై 3 : కార్యకర్తలకు బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఏరుకొండ మహేష్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయనకు పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ.2 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. దాంతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం స్వయంగా బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించి బీమా చెక్కును మృతుని తండ్రి లక్ష్మయ్యకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, కౌన్సిలర్లు సిలువేరు మౌనికాశేఖర్, బెల్లి సత్తయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు,మందడి జనార్దన్‌రెడ్డి, జగిని భిక్షంరెడ్డి, జిట్ట చంద్రకాంత్, గంటా శ్రీనివాస్‌రెడ్డి, జయారపు శివప్రసాద్, పాల్గొన్నారు.

## యాదవుల అభ్యున్నతికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి : యాదవుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో సోమవారం మండల యాదవ సహకారం సంఘం అధ్యక్ష కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో యాదవ సంఘ భవనానికి రూ.30 లక్షలు మంజూరనట్లు, వారం రోజుల్లో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. భవన నిర్మాణం మూడు నెలల్లో పూర్తవుతుందని హామీ ఇచ్చారు. అనంతరం భవనం మంజూరు చేసినందున యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఆయనవెంట ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

## ఆర్థిక సాయం

నకిరేకల్ : నకిరేకల్ 2వ వార్డులోని పద్మశాలీ కాలనీకి చెందిన బాల్నే శ్రీను తల్లి రాములమ్మ ఇటీవల మరణించారు.రాములమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట వార్డు కౌన్సిలర్ రాచకొండ సునీల్, నాయకులు పెండెం సదానందం, ఉన్నారు.

కట్టంగూర్: మండల కేంద్రంలోని శ్రీరాంనగర్‌కు చెందిన మేడి రత్నమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రత్నమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, జడ్పీటీసీ తరాల బలరాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోటుల నర్సింహ, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

## నేడు రామన్నపేట మండల సమావేశం

రామన్నపేట, జూలై3: రామన్నపేట మండల ప్రజా పరిషత్ సర్వసభ్యసమావేశం 4వతేదిన మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## 6న కట్టంగూర్ మండల సమావేశం

కట్టంగూర్, జూలై 3 : ఈ నెల 6న కట్టంగూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెళ్ల సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

## 7న చిట్యాల మండల సమావేశం

చిట్యాల, జూలై 3 : ఈ నెల 7న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొలను సునీత అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లాజర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

# ఉద్యోగానికి అర్హత సాధించలేనేమో న్న బెంగతో..

- యువకుడు ఆత్మహత్య



కృష్ణారెడ్డి (ఫైల్)

రామన్నపేట, జూలై 3 : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన యువకుడు ఉద్యోగానికి అర్హత సాధించలేనేమో అన్న బెంగతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెల్లంకి గ్రామానికి చెందిన పర్నె కృష్ణారెడ్డి (29) జేఎల్ఎం రాత పరీక్షలో అర్హత సాధించాడు. ఫిజికల్ టెస్టులో అర్హత సాధిస్తానో లేదో అనే బెంగతో దిగులు చెంద సాగాడు. జూన్ 30న రాత్రి భోజనం చేసి ఇంటి నుంచి బయల్దేరాడు. కొద్ది సేపటికే తన స్నేహితుడికి ఫోన్‌చేసి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. కుటుంబ సభ్యులు ఆయ న వెతకగా వ్యవసాయ బావివద్ద ముళ్ల పొదల్లో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించగా ఆదివారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్ఐ లక్ష్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు మరమ్మతుల విషయంలో విపక్షాలది అనవసర రాద్ధాంతం


- ఎంపీటీసీల ఫోరం రామన్నపేట మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి



రామన్నపేట, జూలై 3 : వెల్లంకి–గుండ్రాంపల్లి రోడ్డు మరమ్మతుల విషయంలో విపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వెల్లంకి– గుండ్రాంపల్లి రోడ్డు పూర్తి స్థాయిలో మరమ్మతు చేయడానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.1.30 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. దీనికి టెండర్లు పిలిసినట్లు తెలిపారు. రామన్నపేట– జైకేసారం పనులకు రూ.4.15 కోట్లు మంజూరు కావడంతో పనులు పూర్తి కావచ్చాయన్నారు. మరమ్మతు చేసిన రోడ్డుపై నుంచి పెద్ద లోడ్ వాహనాలు వెళ్లకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామంలో ఎన లేని అభివృద్ధి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నాయకత్వంలో జరిగిందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక విపక్షాలు ఆరోపణ చేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడ్ల సురేందర్‌రెడ్డి, నకిరేకంటి రవికుమార్, అవనగంటి మహేశ్, కర్రెకంటి శ్రీశైలం పాల్గొన్నారు.

# ఘనంగా రామలింగేశ్వరుడికి కల్యాణం

నార్కట్‌పల్లి, జూలై 3 : మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించారు.



స్వామివారికి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

# ఆలయ నిర్మాణానికి సహకరించాలి

శాలిగౌరారం, జూలై 3 : మండలంలోని ఊట్కూర్ గ్రామంలో శివాంజనేయ దేవాలయ పునఃనిర్మాణానికి సహకరించాలని కోరుతూ కుషాయిగూడ ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న యాస వెంకట్‌రెడ్డిని ఆలయ నిర్మాణం కమిటీ సభ్యులు హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిశారు. దేవాలయ నిర్మాణానికి సహకారం అందించాలని కోరిన వెంటనే తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఏసీపీ హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు సోమవారం పేర్కొన్నారు. కలిసిన వారిలో కమిటీ అధ్యక్షుడు రంగు ముత్యంరాజు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, గుండ్ల శ్రీనివాస్, జానయ్య, అన్నెబోయిన సైదులు ఉన్నారు.



ఏసీపీని కలిసిన ఊట్కూర్ గ్రామస్తులు